## కాలమ్ వదలని కథ

# వినిపించని రాగం

నా భార్య వసంత పెద్ద సంగీత విద్వాంసురాలు కాకపోయినా, అడపా తడపా (కూని రాగాలు) పాటలు పాడుతుంటుంది. 'ఫరవా లేదు. మా ఆవిడ తియ్యగా పాడుతుంది.' అనుకొని మురిసిపోయేవాడిని.

నాకు చిన్నతనం నుండి గేయాలు రాయడం అలవడింది. ఏవో భావగీతాలు రాసి అప్పుడప్పుడు నాలో నేను (పైకి కూడా) పాడుకొంటుంటాను.

మా ఆవిడకి ఎంత సరళ స్వభావం ఉందో, అంత గయ్యాళి తనం కూడా ఉంది. మంచి పట్టుచీరలు కొనలేదనో, బీరువా, టి.వి. లేవనో గొడవ చేసి, ప్రళయ తాండవం చేస్తుంటుంది. అన్ని సంసారాలూ ఇంతేనని సరిపెట్టుకొని సర్దుకు పోతున్నాను.

ఆ మధ్య మా ఆవిడ 'విశ్వవీణపై ఒకే రాగం, అదే ప్రణయ రాగం' అనే పాట పాడడం మొదలు పెట్టింది. ఆ పాట నేను రాసిందే. ఆ సంగతి ఆమెకు తెలియదు. నేను పాడుతుంటే, విని ఆమెకూడా పాడడం మొదలు పెట్టింది. ఆ పాట విన్న నాకు ఏవో ఆనంద లోకాలలో విహరిస్తున్న అనుభూతి కలిగేది. నేను రాసిన గేయాలన్నీ ఆమె పాడితే ఎంత బాగుంటుంది అనే దురాశ కలిగింది నాకు.

ఒక రోజున కాఫీ తాగుతుంటే ఆమె అదే పాట......'విశ్వవీణపై...' అని ఎత్తుకుంది. 'వసంతా' అని ఆమెను దగ్గరగా పిలిచి ఆ పాట రాసిందెవరో నీకు తెలుసా?' అన్నాను. 'ఉహు.. తెలీదు' అంది వసంత అమాయకంగా. 'నేనే రాసాను' అన్నాను గర్వంగా. 'ఇంకా ఏం వ్రాశారు, అవన్నీ పాడతానండీ' అని అంటుందేమోనని ఎదురు చూశాను. కాని ఆమె నోటి వెంట ఒక్క మాట కూడా రాలేదు.

ఆశ్చర్యమేమిటంటే ఆమె నోటి వెంట నేను ఆ పాట మళ్ళీ వినలేదు. కారణం ఎంత ఊహించినా నాకు అంతు పట్టలేదు. 'హు! వసంత ఒక తీయని మిస్టరీ. వినిపించని రాగాలు మరింత మధురం అని ఆ మిస్టరీ నాకు నేర్పింది.

— కె. యజ్ఞన్న

పెట్టే ఎక్కువగా చూసుకునే వాడు కాదా?"

"ఊహూ! ఎప్పుడో గానీ చూసుకునే వారు కాదు"

"అడక్కూడని ప్రశ్న అడుగుతున్నాను. పెళ్ళయిన దగ్గర్నించీ మిమ్మల్ని బానే చూసుకుంటున్నాడుగా?"

"ఆ ప్రాణంగా!"

"పూర్తి ఇష్టంతోనే మిమ్మల్ని చేసుకన్నారా?"

"ఆ పెళ్ళికి ముందు నాలుగైదు ప్రేమలేఖలు కూడా రాసుకున్నాం" కాస్త సిగ్గుగా అంది శారదమ్మ.

"కాబట్టే ప్రేమ విఫలం కథ కాకపోవచ్చు"

"ఊ!"

"ఏది ఏమైనా ఆ బీరువాలోని వస్తువేవిటో తెలిస్తే గానీ మనం ఏం చెయ్యలేం. మరి నేవొస్తా! వాడొస్తే నేనొచ్చానని చెప్పండి!" అంటూ లేచాడు రాజేష్.

"అలాగే!" పరధ్యానంగా అంది శారదమ్మ.

* * * * *

మూర్తి ఆ మధ్యాన్నం కూడా రాలేదు. అతి భారంగా పొద్దుగూకింది. మూర్తి రానే లేదు. శార దమ్మకి కంగారుగా వుంది. ఏడుపు కూడా వచ్చేస్తోంది. గదిలో కూర్చుని ఆలోచించి, ఆలోచించి ఓ నిర్ణయాని కొచ్చిన ఆమె యాదయ్యని పిల్చింది. అతను రాగానే -

"ఎవరైనా వచ్చారా?" అంది. హాల్లోకి చూస్తూ.

"ఎవరూ రాలేదమ్మా!" అన్నాడతను.

"లోపలికొచ్చి తలుపెయ్యి!" అంది గంభీరంగా.

బిత్తరపోయాడు యాదయ్య.

"కంగారు పడకు..నాకు నీ సహాయం కావాలి!"

అతను లోపలికొచ్చి తలుపేశాడు.

"అయ్యగారి ప్రవర్తన ఈ మధ్య చాలా చిత్రంగా వుందికదూ?" సంభాషణకి నాందిగా అంది శారదమ్మ.

"అవునమ్మా!...అమ్మాయిగారు ఇంట్లోంచి వెళ్ళిం దగ్గర్నించి...."

అదొక్కటే కాదు యాదయ్యా! ఆయన ప్రవర్తనకి మరోకారణంకూడా వుంది"

"ఏవిటమ్మా?" ఆశ్చర్యంగా అడిగాడతను.

"ఆయన మనసులో ఏదోబాధ పెట్టుకుని కృంగిపోతున్నారు. మతిలేని పన్లు చేస్తున్నారు. ఇలాగే కొన్నాళ్లంటే నిజంగా పిచ్చివారై పోతారేమోనని భయంగా కూడా వుంది" కంట్లో ఊరిన నీటిని గోటితో తుడుచుకుంటూ అంది శారదమ్మ.

ఆమె మొహంచూసేసరికి అంతులేని జాలి కలిగింది యాదయ్యకి...

"చెప్పండమ్మా!...నేనేం చెయ్యాలి?" అన్నడు.

"ఎవరితోనూ చెప్పవుగా?"

"ప్రాణం పోయినా చెప్పను!"

నువ్వు వరండాలో నిల్చుని అయ్యగారు ఒస్తున్నారేమో చూస్తుండు నేను అయ్యగారి బీరువాలోని అట్టపెట్టెలో ఏం వుందో చూస్తాను"

కెవ్వుమన్నంత పనిచేశాడు యాదయ్య.

"కంగారు పడకు మళ్ళీ వెంటనే అక్కడే పెట్టేస్తాను"

"కానీ ఇది అయ్యగారికి తెలిస్తే ఇద్దర్నీ చంపేస్తారు" మూర్తి కోపం తెలిసిన యాదయ్య భయంగా అన్నాడు.

అందుకే నిన్ను కాపలా వుండమంది. అయ్యగారి ఆరోగ్యం బాగుపడాలంటే ఇంత కన్నా మార్గం లేదు. యాదయ్యా దయనీయంగా అంది శారదమ్మ.

ఆలోచిస్తుండి పోయాడతను.

"పరవాలేదు నువ్వు వరండాలో నిల్చుని అయ్యగారి కారొస్తున్నప్పుడు వినగానే పరిగెత్తుకొచ్చి చెప్పు! లేదా ఏదైనావప్పుడు చెయ్యి!"

"నాకుభయంగా ఉందమ్మా"

"ఏం భయంలేదు అంతగా అయితే తప్పంతా నాదే అని చెప్తాను అయ్యగారి బాధేమిటో తెలుసుకోవడానికింతకన్నా మంచి సమయందొరకదు" అంది శారదమ్మ.

"సరే" అన్నట్టు తలూపాడు యాదయ్య.

గోడ గడియారం రాత్రి తొమ్మిది గంటలు కొట్టింది. యాదయ్య మెల్లగా వరండాలోకొచ్చి నిల్చున్నాడు. చిత్రంగా అతని గుండె వేగంగా కొట్టుకుంటోంది.

శారదమ్మ టైమ్ వృధా చెయ్యలేదు. తలుపు దగ్గరగా వేసి భర్త గదిలో కెళ్ళింది. తలుపు లోపల గడియ వేద్దామనుకుంది. కానీ ఎందుకో ఆ ప్రయత్నాన్ని విరమించుకుని టేబుల్ మీదున్న కృష్ణ విగ్రహం చేతికి తగిలించిన తాళాల గుత్తి అందుకుంది.

ఒళ్ళంతా చెమటలు. చేతులు ఒణుకుతున్నాయి. గుండె ఆగిపోతుందేమో అన్నంత వేగంగా కొట్టుకుంటోంది. మెల్లగా బీరువాదగ్గరికి నడిచింది. ఓసారి వెనక్కి చూసింది భయంగా, ఎవరూ లేరు అంతా నిశ్శబ్దంగా ఉంది.

మెల్లగా బీరువా తెరిచి అట్టపెట్టె బైటకి తీసింది. ఒణుకుతున్న చేతులతో దాన్ని తెరవబోయింది.

వెనకాల మెత్తని అడుగుల చప్పుడు.

చివ్వున తలతిప్పి చూసింది.

అంతే! ఆమె గుండె ఆగినట్టయింది. చేతిలోని పెట్టె జారి కింద పడిపోయింది.

"సెహభాష్ ఇన్నాళ్టికి ఇంటి దొంగ బైటపడింది." క్లాప్ చేస్తూ నిల్చున్నాడు మూర్తి.

** ** ** ** **

"మావయ్యా అన్నానికిరా" మృదువుగా పిల్చింది చిన్నా.

"నాకొద్దు"

ఎన్నాళ్ళిలా?"

"నా తపతి వచ్చేదాకా!"

"నీ తపతి వచ్చిపోయింది" కఠినంగా అందామె.

"ఛ! అలా అనకు చిన్నా అతని కళ్ళల్లో నీరు"

"అంటాను.తపతి వచ్చిపోయింది! వచ్చిపోయింది! వచ్చిపోయింది" అరిచింది చిన్నా.

ఒణికిపోయాడు అనిల్

"లేదు చిన్నా ప్లీజ్ అలా అనద్దు కనీసం నాకోసమైనా తపతి బతికుంది అను" ఏడుస్తూ అన్నాడు అనిల్.

"అయితే అన్నానికిరా తపతిని నేను వెతుకుతాను"

"పద" గభాల్న లేచాడు అనిల్

ఇద్దరూ ఇంట్లోకొచ్చారు. రావణ వస్తూ- "చిన్నా! పరిస్థితులు చాలా దారుణంగా ఉన్నాయి" అన్నాడు.

"ఏం?"